




'కుబేరా' విచారణ నత్తనడక..!

నెల్లూరు యాక్సిస్ బ్యాంక్ కుబేరా కుంభకోణం కేసు నత్తనడక నడుస్తోంది. ఈ కేసు ముత్తుకూరు స్టేషన్‌లో ఎనిమిది నెలల క్రితం నమోదు చేశారు... అటు బ్యాంక్ అధికారులు, ఇటు పోలీసులు, ప్రభుత్వం సీనియస్‌గా ఉన్నట్లు కనిపించడం లేదు. గత నెల 20 వతేదిన ..."కుబేరా నెల్లూరు " పేరుతో 'ప్రజాశక్తి"లో ప్రచురితమైన కథనం సంచలనం కలిగించి.. ఆరోజు మీడియాలో రావడంతో పోలీసులు కొంత హడవడి చేశారు. ఎనిమిది నెలల క్రితం 56 మంది జాబితాతో పెట్టిన కేసు కాకుండా అనేక మంది బాధితులు ముందుకొచ్చారు. తమకు జరిగిన అన్యాయాన్ని ఉన్నతాధికారులకు తెలిపారు. ఎంతో మంది పేద ప్రజల జీవితాలతో ముడిపడిన ఈ కేసును పక్కన పెట్టి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కేసుపైనే ఉదృష్టి పెట్టారు. అధికారపార్టీ నేతలు రాజధాని నుంచి పెట్టిన ఒత్తిడి మేరకు ఆఘుమేఘూలపై విచారణ చేశారు. కుబేరా కేసును మాత్రం పక్కనపెట్టేశారు. 20 రోజుల నుంచి ఇదిగో, అదిగో అంటూ కాలం గడుపుతున్నారు. పరిస్థితిని గమనిస్తే అధికారపార్టీ నేతల ఒత్తిడి, ఒత్తాసు ఏమైనా ఉందా ? అనే అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయి...


- **56 మంది వివరాలు సేకరణ**
- **అధికార పార్టీ నేతల ఒత్తాసా**
- **పేదల విషయంలో ఎందుకింత నిర్లక్ష్యం**
- **కేసు పెట్టి ఎనిమిది నెలలు**

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు యాక్సెస్ బ్యాంకు కుంభకోణంతో విషయంలో ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదు. కావాలనే ప్రభుత్వ పెద్దలే దీనిని నీరుగార్చుతున్నారనే అనుమానాలు కలుగుతున్నాయి. పేద ప్రజలను మోసం చేసి, కోట్లాది రూపాయాలు దిగమింగారు. ఇది వైట్ కాలర్ నేరం. యాక్సెస్ బ్యాంక్ సిబ్బంది., అధికారులు కొందరు వ్యక్తులతో కలిసి చేసిన భారీ మోసం. ఇందులో బలైపోయింది సామాన్య జనం. పాచిపని చేసుకునేవారు. వాచ్‌మెన్స్, రోజు కూలీలు, పశువుల కాపరులు, నిరక్షకరాస్యులను నిలువునా ముంచేశారు. నెల్లూరు యాక్సెస్ బ్యాంక్ కుంభకోణం ఆధునీకతను సంతరించుకుంది. టెక్నాలజీని ఉపయోగించుకొని ఈ వ్యవహారం జరిగింది. ఇటీవల ఆర్‌బిఐ నూతన నిబంధనలు తీసుకొచ్చింది. అదే డిజిటల్ అవెరెన్స్ ప్రోగ్రాం. ఇందులో ఏ వ్యక్తులకు సంబంధం లేకుండా నేరుగా టెక్నాలజీ ఉపయోగిం చుకొని బ్యాంకుల్లో నగదు కొట్టేయవచ్చు. ఈ విషయాన్ని బ్యాంకుల్లోని కొందరు ఉద్యోగులు సమాచారం ఇవ్వడంతో ఆర్థిక నేరగాళ్ల ఈ అవతారమెత్తినట్లు తెలుస్తోంది. నెల్లూరు నగరంలో ఉన్న నలుగురు వ్యక్తులు ఈ వ్యవహారానికి నాందిపలికారు. 1. జాలే వాసుదేవ నాయుడు 2. అల్లాభక్ష 3. శివకుమార్ 4. వెంకటేష్ ఫేక్ సాఫ్ట్‌వేర్ కంపెనీల పేరుతో ఈ మోసానికి పాల్పడినట్లు గుర్తించారు. 1. అవి నెట్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్.. 2. ఎంఆర్ ఇఫ్రా లైన్, 3. గ్లోబల్ సోల్యూషన్ 4. క్యాపిటల్ ట్రీ స్టాఫ్ వేర్ కంపెనీల పేరుతో ఈ తతంగా నడిపిన విషయం తెలిసిందే. . . ఒక్కో వ్యక్తికి తమ కంపెనీ నుంచి నెలకి రూ 75 వేల జీతం వస్తుందని రికార్డులు సృష్టించారు. ఒక్కో వ్యక్తికి రూ 15 లక్షల రుపాయాలు అన్‌లైన్ బ్యాంకింగ్ ద్వార రుణాలు మంజూరు చేశారు. కొందరికి కొద్ది మొత్తం చెల్లించగా, కొందరికి ఒక్కపైసా ఇవ్వలేదు. చెన్నెయ్ యాక్సెస్ బ్యాంక్ నుంచి నోటీసులు అందడందో ఈ వ్యవహారం బయటకొచ్చిన విషయం తెలిసిందే.

పోలీసులు ఎనిమిది నెలలుగా ఏం చేస్తున్నారు...?

ఒక నెల క్రితం నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఫిర్యాదు చేశారు. వెంటనే కేసు నమోదు చేశారు. నెల్లూరు రూరల్ డిఎస్‌పితోపాటు, కోవూరు సిఐ ఇతర అధికారులు ఈ కేసును సీరియస్‌గా తీసుకున్నారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్, వైసిపి నేతలను విచారణ చేపట్టారు. కేవలం అదికారపార్టీ నేతల ఒత్తిడి, పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో చకచక జరిగిపోయింది. యాక్సెస్ బ్యాంక్ కుంభకోణం జరిగింది,. నెల్లూరు యాక్సెస్ బ్యాంక్ మేనేజర్ మధన్‌మోహన్‌రావు 2024 డిసెంబర్ 12న ముత్తుకూరు పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నెంబర్ 179-2014 పేరుతో కేసు నమోదు చేశారు. ఎనిమిది నెలలుగా అ ఫైల్‌ను పక్కన పడేశారు. 20 రోజుల క్రితం వెలుగులోకి వచ్చినా సీరియస్‌గా కేసు ముందుకు సాగడం లేదు. తూతూ మంత్రంగానే సాగుతుందని అనుమనాలున్నాయి. చేస్తున్నాం, చూస్తున్నాం అంటూ మాటలు చెప్పడం తప్ప సమగ్ర విచారణ కనిపించడం లేదు. కేవలం 56 మంది చుట్టే తిరుగుతున్నాయి. ఇలాంటి సంఘటనలు జరిగిన సమయంలో సిఐడి, సిట్, ప్రత్యేక బృందాలతో ధర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేశారు. ఈకేసులో ప్రభుత్వం ఎందుకు మోనంగా ఉంటుందో అర్థం కావడం లేదు. అధికారపార్టీ నేతల పోత్సహంతోనే కేసు నీరుగార్చుతున్నారనే అనుమానాలు కలుగుతున్నాయి. ఇది కేవలం నెల్లూరు నగరంలో జరిగిన కుంభకోణమే కాదు. రాష్ట్రమంతా దీని మూలాలు ఉన్నాయని తెలుస్తున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదో అధికారపార్టీ పెద్దలే చెప్పాలి. ఈ కేసు విషయమై నెల్లూరు రూరల్ డిఎస్‌పి జి. శ్రీనివాసరావును వివరణ కొరగా రికార్డులు పరిశీలిస్తున్నామని, ఇప్పటి 80 శాతం పూర్తి చేశామని, త్వరగా పూర్తిచేస్తామని, కేసు పురొగతిలో ఉందని చెప్పారు. దీని వెనుక జరుగుతొన్న కూడుపుణాని అర్థం కాక బాధితులు లబొదిబోమంటున్నారు.



క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

సచివాలయ సిబ్బందితో మంత్రి నారాయణ ఆదివారం సమీక్ష నిర్వహించారు.విధి విధానాలపై దిశా నిర్దేశం చేశారు. .క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కీలక ఓల్డేజ్ హోమ్‌ల నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ తల్లికివందనం అందేలా చూడాలన్నారు. 9వ డివిజన్ లో 22 ఎకరాల్లో మోడల్ మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పినాకినీ పార్కులో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రధాన రహదారులను స్వీపింగ్ మిషన్ లతో శుభ్రం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టామని పార్కులను ఆధునీకరిస్తున్నామని తెలిపారు. సమీక్షలో కమీషనర్ నందన్ ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి నారాయణ

ఇంటర్ విద్యార్థిని అనుమానాస్పద మృతి

-కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ధర్నా

-కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని అన్నమయ్య సర్కిల్ సమీపంలోని ఆర్ఎన్ఆర్ ప్రయివేట్ జూనియర్ కళాశాలకు చెందిన హాస్టల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని హేమశ్రీ (16) అనుమానాస్పదస్థితిలో మృతిచెందింది. ఈ ఘటన ఆదివారం నగరంలో చోటు చేసు కుంది. విద్యార్థిని హేమ శ్రీ తల్లిదండ్రులు వివరాల మేరకు తిరుపతి జిల్లా సత్యవేడు మండలం రాస్యపాళెం ప్రాంతానికి చెందిన హేమశ్రీని తమ కళాశాలలో చేర్పించాలని ఆర్ఎన్ఆర్ యాజమాన్యం కోరిందన్నారు.



హేమశ్రీ (ఫైల్)

కళాశాల యాజమాన్యంపై నమ్మకంతో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేర్పించామన్నారు. కళాశాలలో చేర్పించే వరకు తమను వెంటబడి, ప్రాధేయపడి మరీ కళాశాలలో చేర్పించ ుకున్నారన్నారు. అయితే కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు తమ బిడ్డను ఇబ్బందులకు గురిచేస్తున్నారని చెప్పడంతో ఆదివారం ఉదయం వచ్చి తీసుకెళ్తామని చెప్పామన్నారు. అయితే ఆదివారం ఉదయం కళాశాల యాజమాన్యం తమకు ఫోన్ చేసి హేమశ్రీ ఆరోగ్యపరిస్థితి సీరియస్‌గా ఉందని చెప్పారన్నారు. హుటాహుటిన కళాశాలకు చేరుకొనే సమయానికి కుమార్తె చనిపోయి ఆస్పత్రిలో ఉన్నట్లు తెలిసిందని కన్నీటి పర్యంతమైయ్యారు. తమ కుమార్తె మృతికి సంబంధించిన వివరాలు వెల్లడించాలని ఆర్ఎన్ఆర్ కళాశాల యాజమాన్యన్ని హేమశ్రీ కుటుంబ సభ్యులు నిలదీయ్యడంతో కళాశాలకు తాళాలు వేసి వెళ్లిపోయారని తెలిపారు. కళాశాలలో విద్యార్థిని మృతి చెందిన సమాచారం తెలియడంతో దర్గామిట్ట పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆర్ఎన్ఆర్ కళాశాల తమ స్టేషన్ పరిధిలోకి రాదని నిర్ధారించుకోని, వేదాయపాళెం పోలీసు స్టేషన్ పరిధిలోకి వస్తుందని గుర్తించి వెంటనే ఆ పోలీసు స్టేషన్‌కు సమాచారం అందజేశారు. వేదాయపాళెం, నవాబుపేట పోలీసు స్టేషన్ పోలీసు అధికారులు తమ సిబ్బందితో కళాశాల హాస్టల్ ప్రాంతానికి చేరుకున్నారు. హేమశ్రీ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిజిహెచ్‌కి తరలించారు.

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ధర్నా

ఆర్ఎన్ఆర్ జూనియర్ కళాశాల విద్యారిన్థి ఆత్మహత్య ఘటనపై తల్లిదండ్రులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా కాలేజీ ఎదుట విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా కార్యక్రమం చేపట్టారుఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్ను.నరేంద్ర మాట్లాడుతూ విద్యార్థిని ఆత్మహత్య ఘటనకు సంబంధించిన వాస్తవాలను వెలుగులోకి తీసుకొచ్చి, ఈ ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బీ.పీ.నరసింహ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు గోను.చైతన్య, జగదీష్, సుకుమార్, యశ్వంత్, సురేంద్ర, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

నాయకుల అరెస్టు

దారుణం : ఐద్వా

ఆర్ఎన్ఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై తల్లిదండ్రులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా కాలేజీ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.కళాశాల ప్రాంతంలో పోలీసులకు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులకు మద్య తీవ్రమైన వాగ్వివాదం, చోటుచేసుకుంది. వేదాయపాళెం పోలీసు స్టేషన్ సిబ్బంది ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సమాచారం తెలిసి మహిళా సంఘం నాయకులు, కార్మిక సంఘం నాయకులు పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. ఐద్వా రూరల్ కమిటీ నాయకులు షేక్ షాహినా బేగం మాట్లాడుతూ విద్యార్థి మరణానికి కళాశాల యాజమాన్యం న్యాయం చేయాలని ప్రశ్నిస్తున్న వారిని పోలీసులు అరెస్టు చేయడం దారుణమన్నారు.

సిపిఎం జిల్లా కమిటీ ఖండన

విద్యార్థిని మృతికి కళాశాల యాజమాన్యం సమాదానం చెప్పాలని, ఉదయం మృతి చెందితే విద్యార్థిని తల్లిదండ్రులకు కళాశాల యజమాన్యం సమాదానం చెప్పకపోవడం దారుణమని డిమాండ్ చేస్తూ కళాశాల ఎదుట ధర్నా చేస్తున్న వారి పట్ల పోలీసులు అమానుషంగా వ్యవహరించడంతోపాటు వారిని అరెస్టు చేయడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. ఈ చర్యలను సిపిఎం జిల్లా కమిటీ, అనుబంధ సంఘాలు , విద్యార్థి సంఘాలు, యువజన, మహిళా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. విద్యార్థి సంఘం నాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించడాన్ని సిఐటియు రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు కొండా ప్రసాద్,కె.పెంచలనర్సయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, కె.వి.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్.రఘురామయ్య, సిపిఎం రూరల్ కమిటి సభ్యులు ఎం.సుధాకర్, ఎన్. మాలకొండయ్య, కోటేశ్వరరావు, షంషాద్, షాహీనా బేగం, శివాజీ, నరసింహారెడ్డి, జి.నాగేశ్వరరావు, నరసింహ, నాగయ్య, షబ్బీర్ కండించారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిరసిస్తూ ఆదివారం మండలంలోని మహాలక్ష్మీపురంలో సిపిఎం నాయకులు చింతా రామసుబ్బయ్య ఆధ్వర్యంలో అదాని స్మార్ట్ మీటర్లును రద్దు చేయాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ, సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా మాట్లాడారు. ప్రజలకు స్మార్ట్ మీటర్లు వల్ల విద్యుత్ బిల్లులు పెనుభారంగా మారతాయన్నారు. అదానికి కోట్లు కూడపెట్టేందుకే స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చారని వి మర్శించారు. గత వైసిపి ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ మీట ర్ల ప్రక్రియని అప్పడు ప్రతిపక్షంలో ఉన్న నారా లోకేష్ స్మార్ట్ మీటర్లు పెడితే పగలగొట్టమని పిలుపునిచ్చారని గుర్తు చేశారన్నారు. నేడు ఆదాని స్మార్ట్ మీటర్లు బిగించడంలో కూటమి ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఆదాని స్మార్ట్ మీటర్లు బిగింపు వ్యతిరేకంగా విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ మహాలక్ష్మీపురం సెంటర్లో కరపత్రా లను పంపిణీ చేశారు. ఈ నెల 28న విద్యుత్ భా రాలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ దినం జరుగుతుందని, జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోచర్ల రాధయ్య, సునీల్, చింతా శ్రవంత్, జెడ్డా లెనిన్, మన్నెం శీనయ్య ఉన్నారు.



ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు



జెండా ఆవిష్కరిస్తున్న యుటిటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం యుటిఎప్ జిల్లా కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి అనంతరం నిర్వహించిన కార్యక్రమానికి అసోసియేటివ్ అధ్యక్షులు ఎం.సి అచ్చయ్య అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా యుటిఎప్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి కె.పరంధాయ్యలు హాజరై మాట్లాడారు. యుటిఎప్ జిల్లా కోశాధికారి ఏ.మురళీధర్‌రావు, జిల్లా కార్యదర్శులు ఎన్ సురేంద్ర, కె.అనీల్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ ఎన్ .మధుసూధన్‌రావు, ఆర్ శ్రీనివాసులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

ధర్మకర్తల నియామకానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పరిధిలోని స్కందపురి జనార్ధన స్వామి వారి దేవస్థానమునకు నూతన ధర్మకర్తల మండల నియామకము కోసం దేవాదయ ధర్మాదయ కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఈనుల 11 నుండి 20రోజుల లోపు శ్రీ స్కందపురి జనార్ధన స్వామి దేవస్థానం కార్యాలయంలో ఆసక్తి గల అభ్యర్ధులు దరఖాస్తులు ఇవ్వాలని ఇఒ కోరారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు పథకం అమలు చేస్తే ఆ టో కార్మికుల జీవితాల పరిస్థితి అగమ్యగోచరంగా మారతాయని ఆటో కార్మికు సంఘం జిల్లా అధ్యక్షులు మా రుబోయిన రాజా పేర్కొన్నారు. ఆటో కార్మిక సంఘం ఆ ధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ నెల్లూరులో నిర్వహిస్తున్న ర్యాలీకి ఆటో కార్మికులను సమీకరించేందుకు ఆదివారం ఆయన తోటపల్లిగూడూరు మండలంలో పర్యటించా రు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే ఆటో డ్రైవర్ల జీవనాపాది పై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశా రు. ఈ నేపథ్యంలో ఆటో కార్మికుల కుటుంబాల పరిస్థితి ఏమిటని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దాంతో ప్ర భుత్వమే ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి చూపాలన్నారు.



సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి-కందుకూరు : ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు ఆదేశాలతో సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమంలో భాగంగా ఏడో వార్డులో తిరుగుతూ కూటమి ప్రభుత్వం అధికారం వచ్చినప్పటి నుండి ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి రూబీ, పట్టణ మాజీ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ భాషా , ఆరో వార్డు సీనియర్ నాయకులు ఫిరోజ్ ,నాయబ్ రసూల్ , సయ్యద్ జహీర్ , పదో వార్డు ప్రధాన కార్యదర్శి షేక్ చంటి, ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు ఖుదుస్ , ఫాజిల్ ఉన్నారు. **6వ వార్డులో..** పట్టణంలోని 6వ వార్డులో టిడిపి నాయకులు ఆదివారం "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ సూపర్-6 ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించారు. 6వ వార్డు టిడిపి అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు షేక్ మున్న, కందుకూరు పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అహ్మద్ బాషా ఉన్నారు.

'ప్రకాశం' ఇంజినీరింగ్ కళాశాలలో

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న సురేంద్ర

ప్రజాశక్తి-కందుకూరు

ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ లోని ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో "యూ.ఎ.వి. యాంటెన్నా డిజైన్ అండ్ వైర్‌లెస్ కమ్యూనికేషన్స్ వంటి సాంకేతికత అంశాలపై ప్రత్యేక సదస్సు శనివారం ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహించారు.ధనేకుల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ రంగానికి కి చెందిన అకడెమిషియన్ , పరిశోధకులు డాక్టర్ సురేంద్ర లోయ ప్రధాన అతిథిగా పాల్గొని యూ.ఎ.వి. యాంటెన్నాల రూపకల్పన, వైర్‌లెస్ కమ్యూనికేషన్ సాంకేతికతలపై సవివరంగా వివరించారు. ఈ ఉపన్యాసం విద్యార్థుల నుంచి విశేష ప్రశంసలు అందుకుంది. ప్రసంగం పట్ల ప్రకాశం విద్యార్థులు చూపిన అంకితభావం, శ్రద్ధపై డా. సురేంద్ర ప్రశంసలు కురిపించారు. కాలేజ్ కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ),ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) విభాగాలు రాబోయే ఒకటి లేదా రెండు సంవత్సరాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సిఎస్ఈ) విభాగాన్ని మించిపోతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇందుకు కారణాలుగా ఎలక్ట్రికల్ ,ఎలక్ట్రానిక్స్ రంగాల్లో వేగంగా పెరుగుతున్న పరిశ్రమల అవసరాలు, రాబోయే గ్రీన్ ఎనర్జీ విప్లవం, ఎంబెడ్డెడ్ సిస్టమ్స్, ఐఓటీ, డ్రోన్ల వంటి ఆవిష్కరణలకు ఉన్న విస్తృత అవకాశాలను పేర్కొన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఉన్నత స్థాయి లెక్చర్ అందించినందుకు డాక్టర్ సురేంద్ర కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సురేంద్రను సన్మానించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ తమ కాలేజీ విద్యార్థుల అభ్యాసం కోసం నిరంతరం ఆధునిక సాంకేతిక వనరులు, ల్యాబొరేటరీలు, ఉన్నత ప్రమాణాల విద్యా పద్ధతులను ప్రవేశపెడుతున్నామని గర్వంగా తెలిపారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ గద్దె సురేష్ మాట్లాడుతూ తమ కాలేజీ పరిశ్రమలతో కుదుర్చుకున్న అనుబంధాలు, ఇండస్ట్రీ-ఓరియెంటెడ్ ప్రాజెక్టులు, ప్రాక్టికల్ లెర్నింగ్ విధానాలు విద్యార్థులను తక్షణమే ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఈసీఈ విభాగ ప్రొఫెసర్లు హనుమంత రావు, రామ కోటేశ్వరరావు, శ్రీకాంత్, మాధవ రావు, మస్తాన్‌వలి, శ్రీహరి, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.



సురేంద్రను సత్కరిస్తున్న దృశ్యం



కాకాణి పూజితకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కాకాణి పూజిత జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత జన్మదిన వేడుకలు ఆదివారం వారి గృహంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఆమె జ న్మదిన వేడుకలలో వైసీపీ సీనియర్ నాయకులు, విజ య డైయిరీ రాష్ట్ర మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి, వైసీపీ మండలం కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, ఇస నాక రమేష్ రెడ్డి, తలమంచి సురేంద్ర బాబు, నాయకు లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజర య్యారు. పూజితకు పూలబొకే అందిం చి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. భారీ కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచిపెట్టారు. కాకాణి పూజిత పేరి ట ప్రత్యేక పూజలు నిర్వహించారు. పేదలకు అన్నదా నం చేశారు. వైసీపీ నా యకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

నాన్న కోసం ఎదురుచూస్తున్నాం..!

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ప్రభుత్వం తప్పుడు కేసులతో 75 రోజులుగా జైల్లో ఉన్న మా నాన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి రాకకోసం ఎదురు చూస్తున్నామని, జగనన్నకు తమ కుటుంబం ఎప్పుడు తోడుగా ఉంటుందని వైసిపి రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత రెడ్డి.అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయంలో మైపాడు గేట్ సెంటర్ వద్ద షాపులు పెట్టే మెప్మా మహిళలతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ స్ట్రీట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. మైపాడు గేట్ సెంటర్ వద్ద 240 షాపులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కంటైనర్లు యుద్ధప్రాతిపదికన సిద్ధమవుతున్నట్లు తెలిపారు.. తొలి విడతలో 120 షాపులు ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. మహిళలకు కార్పొరేషన్ మెప్మాల ద్వారా రూ. 2 లక్షలు సబ్సిడీ అందుతుందన్నారు.




పరామర్శిస్తున్న మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి

ఓలేటి కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి-కావలి

సీనియర్ పాత్రికేయులు ఓలేటి నాగేశ్వరరావు మృతి పాత్రికేయ రంగానికి, వ్యక్తిగతంగా తనకు తీరని లోటు అని మాజీ ఎంఎల్ఎ వైసిపి సీనియర్ నాయకులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం పట్టణంలోని నాగేశ్వరరావు నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన మృతిపై తమ సంతాపాన్ని తెలియజేశారు. అలానే ఆయన ఒక పాత్రికేయులుగా రాణిస్తూ, ఆర్యవైశ్యులకు అండగా ఉంటూ వారి సమస్యలపై స్పందిస్తూ సామాజికంగా, సమాజ సేవలో తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. ఆయన ఆశయాలను కావలిలో జర్నలిస్టులు కొనసాగించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కృష్ణంరాజు, గోసల గోపాల్ రెడ్డి, పద్మనాభ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దోమల దండయాత్ర
- నియంత్రణలో నిర్లక్ష్యం

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు పారిశుధ్యం లోపించడంతో దోమలు తీవ్ర స్థాయిలో దండెత్తుతున్నాయి. దాంతో మండలంలోని మలేరియా డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలిపోయే అవకాశంతో వ్యాధుల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పిచికారికి 4యేళ్లకు ఇద్దరు చొప్పున కూలీల నియమించడం ఒక్కొక్కరికి కూలి ధరను నిర్ణయించడా కానీ మండలంలో పిచ్చికారి చేసిన దాఖ ఎక్కడ కనిపించకపోవడంతో గ్రామంలో సర్వత్రా విమర్శలు రేకెత్తుతున్నాయి. దానిపై సంబంధిత అధికారం వివరణ కోరగా.. మండల పరిధిలోని 14 పంచాయతీ పరిధిలో సుమారు 1400 ఇల్లు ఉండగా కొన్ని ఇళ్లకు మాత్రమే దోమల మందు పిచికారి చేసి మ.మ. అనిపించారు. సంబంధిత అధికారి పర్యవేక్షణ కొరవడంతో క్షేత్రస్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో దోమలు తీవ్రంగా అధికం ఉండడంతో ఇప్పటికే మలేరియా జ్వరము గ్రామాలలో ప్రబలుతుంది. దానిపై సంబంధిత అధికారులు స్పందించి దోమల నియంత్రణ తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శిథిలావస్థలో వాటర్ ట్యాంక్

ప్రజాశక్తి-బిట్రగుంట



బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీ గిరిజన కాలనీలో ఉన్న ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది. గిరిజన కాలనీలో యానాదులు సుమారు 50ఇళ్లకు పైనే నివాసాలు ఉంటున్నారు. నివాసాల మధ్యలో శిథిల వ్యవస్థలో ఉన్న నీళ్ల వాటర్ ట్యాంక్ ఉండడంతో ఏ క్షణం కూలుతుందో అన్న భయంతోటి వారు ఆందోళన చెందుతున్నారు. సుమారు 40 సంవత్సరాలు క్రితం 2 లక్షల 40 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మించారు. వాటర్ ట్యాంకు ద్వారా విశ్వనాధరావుపేట, ఇస్కపల్లిపేట, రామస్వామి పాలెం, ఇందిరకాలనీ, గిరిజన కాలనీలకు నీటిని సరఫరా జరిగింది. గిరిజన కాలనీలోని పాత వాటర్ ట్యాంక్ పక్కనే 90వేల లీటర్ల కెపాసిటీ తో కొత్త వాటర్ ట్యాంకులు నిర్మించారు. నీటి సామర్థ్యం చాలా పోవడంతో దానిని వాడడం పక్కన పెట్టారు. 1,20,000 సామర్థ్యంతో నూతన నీటి ట్యాంకులు నిర్మాణ పనులు మొదలుపెట్టారు. శిథిలావస్థలో ఉన్న పాత వాటర్ ట్యాంకులు వెంటనే తొలగించాలని లేనిపక్షంలో ఏ క్షణానైనా కూలిపోయే ప్రమాదం ఉందని గిరిజనులు భయపడుతున్నట్లు తెలిపారు. రాజకీయ నాయకులు మండల ఉన్నత అధికారులు చొరవ తీసుకొని శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంకును వెంటనే తొలగించాలని గిరిజన ప్రజలు కోరుతున్నారు.

పోలేరమ్మకు పొంగళ్లు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల కేంద్రంలో గ్రామదేవత పోలేరమ్మ తల్లికిభక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆదివారం పొంగళ్లు పెట్టారు. గ్రామం నుండి ఊరేగింపుగా పొంగళ్లు నెత్తిన పెట్టుకొని అమ్మవారి ఆలయానికి చేరుకొని పొంగళ్లు పొంగించి అమ్మవారికి నైవేద్యంగా పెట్టారు. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసిపంటి పంటలతో గ్రామాలు విరాజిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పిఎసిఎస్ నూతన కమిటీ నియామకం

- మంత్రి ఆనం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నూతన ఛైర్మన్,డైరెక్టర్లు
- మంత్రి ఆనం ఆధ్వర్యంలో సహకార సంఘం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-సంగం

సంగం పిఏసిఎస్ నూతన కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. పిఏసిఎస్ అధ్యక్షులుగా సంగంకి చెందిన గుండ్లపల్లి శ్రీనివాసులు చౌదరి, డైరెక్టర్లు గా పెరమన గ్రామానికి చెందిన పెట్ట పట్టాభిరామి రెడ్డి, మర్రిపాడు గ్రామానికి చెందిన చేవూరు జనార్దన్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. 2026 జనవరి 30 వరకు వీరు పదవుల్లో కొనసాగుతారని స్పష్టం చేసింది. మాకు ఈ పదవులు వచ్చేందుకు కృషి చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి నూతన కమిటీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేశారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పిఏసిఎస్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

చవితి వేడుకల్లో అశ్లీల నృత్యాలను నిషేధించాలి

ప్రజాశక్తి-కావలి

వినాయక చవితి పండగ సందర్భంగా, ప్రతిరాత్రీ, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఈ ప్రదర్శనలు మన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉండాలి కానీ, ప్రతి యేడాది వివిధ విగ్రహ కమిటీలు వినాయక చవితి సాంస్కృతిక కార్యక్రమాల్లో "అసభ్య అశ్లీల రికార్డింగ్ నృత్య ప్రదర్శనలు నిర్వహించడం" పరిపాటి అయింది. ఈ యేడాది ప్రభుత్వాధికారులు పోలీసు ఉన్నతాధికారులు వినాయక ఉత్సవాల సందర్భంగా రికార్డింగ్ డ్యాన్సులను ఏర్పాటుచేయకుండా ముందే నిషేధాజ్ఞలు జారీ చేయవలసిందిగా విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు, మహిళా సామాజిక కార్యకర్త చాకలకొండ శారద ప్రకటనలో కోరారు. సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ప్రదర్శనలు మాత్రమే ఉండాలని ఉత్సవ కమిటీలకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆడే విధంగా మద్యపానం చేసి వచ్చి ఉత్సవ ప్రదేశాల్లో అల్లరి చేయకుండా, విపరీతమైన శబ్ద కాలుష్యం కలిగించే బాణసంచా కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మనవి చేశారు. కావలి ఆర్డీఓ, డిఎస్పి ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

వాడీవేడిగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపిపి పద్మజారెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొదటిగా ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఎపిఒ మండలంలో కంపోస్ట్ ఫిట్, సోప్‌ఫిట్ మొదలగు వాటిని గ్రామ పంచాయతీ తీర్మానంలో ఆమోదించి, ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం ఎంపిపి పద్మజారెడ్డి మాట్లాడుతూ సమావేశానికి హాజరు గానీ అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఎప్పుడో మూడు నెలలకు ఒకసారి నిర్వహించే, మీటింగ్ కూడా రాకపోవటం ఏమిటని నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించే అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ కచ్చితంగా చర్య తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఎఎస్‌పేట, చిరమణ వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం ఫ్యామిలీ డాక్టర్, ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలను నిర్వహిస్తున్నా మని, గర్భిణులను ప్రతినెలా 9వ తేదీన హాస్పిటల్ కు తీసుకొచ్చి మెడికల్ చెక్ అప్ చేస్తున్నామని తెలిపారు. ప్రజెంట్ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు నులి పురుగుల నివారణకు టాబ్లెట్ ఇవ్వడం జరుగుతుందని ఎవరికైనా వామిటింగ్ అలాంటివి అయిన సందర్భంలో పక్కనే తమ సిబ్బంది ఉంటారని వారికి సేవలు అందిస్తామని తెలిపారు. ఎంఇఒ జ్యోతి మాట్లాడుతూ మండలంలో పదిమంది టీచర్లు రిలీవ్ అయి ఎఎస్‌పేటకు రావాల్సి ఉందని ఆగస్టు 15 తర్వాత డిఎస్‌సి ప్రక్రియ ముగిసిన అనంతరం మండలానికి వచ్చే అవకాశం ఉందని, 18మంది టీచర్లు వేకంట్‌లు ఉన్నాయని తెలియజేశారు. పిల్లలకు అసైన్మెంట్ బుక్స్ వచ్చి ఉన్నాయని 11లోపు అన్ని పాఠశాలకు సరఫరా చేస్తున్నామని వాటిల్లోనే ఎక్జాములు పిల్లలకు పెట్టడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా టీచర్లకు డైరీతో సహా లెసన్ ప్లాన్ కూడా ప్రింటెడ్ బుక్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎంపిపి పద్మజా రెడ్డి మాట్లాడుతూ గత సమావేశం అప్పుడే ఎంపీటీసీలకు మాకు రావలసిన నిధులను కేటాయించాలని తెలియజేశామని, కానీ తమకు రావాల్సిన ఫండ్స్ ఇంతవరకు మంజూరు కాలేదని, ఆఫీసులో ఇచ్చే టీ, బిస్కెట్ల కోసం తాము రావడం లేదని తెలిపారు. అనంతరం అనుమసముద్రం సర్పంచ్ కుదారి హాజరతమ్మ మాట్లాడుతూ సర్పంచ్ ప్రమేయం లేకుండా సిమెంట్ రోడ్డు వేయటం ఏమని, ఈ ఏడాది కాలంలో తమ పంచాయతీలో ఒకబోరు కూడా వేయించ లేదని పదిమందిలో పట్టుకుని మీటింగ్ పెట్టి మరి తనను అడుగుతున్నారని వాపోయారు. 2500మంది ఓటర్లతో గెలిచిన నాలాంటి సర్పంచ్‌కు ఏ విషయాన్ని తెలియజేయ కుండా చేస్తున్నారని, తాము సర్పంచ్‌గా ఉండి ప్రయోజనమేంటని ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు పత్రికా ప్రతినిధులు గండు వారి పల్లెలోని మంచినీటి పథకం గురించి, ఆర్డబ్ల్యూఎస్ (తాగునీరు) అధికారిని అడగగా.. ఆ పథకానికి సంబంధించి, కరెంట్ బిల్లు కట్టకపోవడంతో నిలుపుదల అయి ఉందని తెలియజేశారు. హసనాపురం సర్పంచ్ మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కొంతమందికి రాలేదని దానిపై ఎవరిని అడగాలో అర్థం కాకుండా ఉందని తెలియజేశారు. దానిపైఎంఇఒ మాట్లాడుతూ సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్స్, డిజిటల్ అసిస్టెంట్స్, గ్రీవెన్స్‌లో పెట్టి అందరికీ మంజూరయ్యే విధంగా చూస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు హాజరయ్యారు.


మాట్లాడుతున్న ఎంపిపి పద్మజారెడ్డి

రూ.2.10కోట్లతో కోనేరు పునరుద్ధరణ

ప్రజాశక్తి-బిట్రగుంట

కొండబిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి కోనేరు పునరుద్ధరణకు తమవంతుగా వేమిరెడ్డి దంపతులు రూ.2.10 కోట్ల విరాళం అందిస్తున్నారు. కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి ఆదివారం కోనేరు శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎంఎల్‌ఎ, టిటిడి బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు పాల్గొని శంకుస్థాపన చేశారు. అలాగే దేవాదాయ నిధులు రూ.1.65 కోట్లతో ఆయన మహా ప్రాకారానికి కూడా శంకుస్థాపన పూర్తి చేశారు. ముందుగా ఆలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు ఎంఎల్‌ఎ, ఆలయ అర్చకులు, స్థానిక ప్రజలు పార్టీ నాయకులు, కార్యకర్తలు అపూర్వ ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆశీసులతో కోనేరు పునఃనిర్మాణానికి పూనుకోవడం అదృష్ట మన్నారు. దాదాపు రూ.2.10 కోట్లతో పుష్కరిణి నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వివరించారు. స్వామివారు తమకు ఇచ్చిన దాంట్లోనే ఇదంతా చేస్తున్నామన్నారు. స్వామివారి పుష్కరిణి బాధ్యత మాకు దక్కడం అదృష్టమన్నారు. 800 ఏళ్ల చరిత్ర ఉన్న స్వామివారి ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కోనేరు అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్వామివారి ఆశీసులతో రాష్ట్రం, జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, జిల్లా సమగ్రాభివృద్ధి సాధించాలని కోరారు. వచ్చే ఏడాది బ్రహ్మోత్సవాలకు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు వివరించారు. స్వాగతం పలికారు. అనంతరం స్వామి, అమ్మవారిని దర్శించుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రాధాకృష్ణ, మాజీ ఛైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, టిడిపి కావలి ఏఎంసీ ఛైర్పర్సన్ పోతుగంటి అలేఖ్య, బోగోలు మండల కన్వీనర్ మలేపాటి నాగేశ్వరావు, ఎల్ సుధీర్ బాబు, సీనియర్ నాయకులు రావి విజయ్ యాదవ్, మాజీ సోమశిల డైరెక్టర్, కావలి కాలువ డైరెక్టర్ కండ్లగుంట మధుబాబు నాయుడు, కాంద్ర రఘురాం నాయుడు, ఎన్నా బత్తిన వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు రెడ్డి, బోగిరి ప్రభాకర్, ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి, నాగులవరం పిఏసిఎస్ ఛైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు, బోగోలు మాజీ ఉప సర్పంచ్ దొడ్ల అంజయ్య యాదవ్, కావలి రూరల్ సిఐ, బిట్రగుంట ఎస్ఐ మండల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


కోనేరు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం


జెండా ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-కావలి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు.టి.ఎఫ్) 52వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం కావలి యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో సీనియర్ నాయకులు షేక్ షాబ్జీ యుటిఎఫ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ఐ.హెచ్.ఎల్. ప్రసాద్, బెల్లం మాధవరావు, సీనియర్ యూ.టీ.ఎఫ్. నాయకులు మరియు రిటైర్డ్ హెడ్ మాస్టర్ షరాబు సత్యనారాయణ, ఆకుల రమణయ్య, షేక్.గౌస్ భాషా, కావలి డివిజన్‌లోని అన్నీ మండలాల జిల్లా కౌన్సిలర్స్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండలాల బాధ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యుటిఎఫ్. కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్. నాయకులు ఎస్.రమణయ్య మరియు వారి మిత్రబృందం యుటిఎఫ్ గీతాలు ఆలపించి, అమరవీరులకు అంజలి ఘటించి, వారికీ ఘనంగా నివాళులర్పించారు.



రెవెన్యూ డివిజనల్ ఎన్నికలు ఏకగ్రీవం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. రెవెన్యూ డివిజన్ అధ్యక్షులుగా ఉదయగిరి తహశీల్దార్ ఎల్.రామ్మో హన్, కార్యదర్శిగా ఆత్మకూరు డిప్యూటీ తహశీల్దార్ డి.శాంతి స్వరూప్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎఎస్‌పేట డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా సంధ్య మిగిలిన కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవగా ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వహణ అధికారులుగా నెల్లూరుకు చెందిన ఎమ్‌డి గయాజ్, ఉప ఎన్నికల అధికారిగా జి.సతీష్ కుమార్, శేషయ్యలు పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఫలితాలను వెల్లడించిన ఎన్నికల నిర్వహణ అధికారి ఎమ్‌డి గయాజ్ ఏకగ్రీవంగా ఎంపికైన సభ్యులతో ఎన్నికల నియమాల ప్రకారం ప్రమాణ స్వీకారం చేయించి వారికి నియామక పత్రాలు అందించారు. ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా తనను ఎంపిక చేసిన సభ్యులకు అధ్యక్షులుగా ఎంపికైన ఎల్.రామ్మోహన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పెంచల్ రెడ్డి మాట్లాడుతూ తమ రాష్ట్ర నాయకత్వంపై ఉన్న నమ్మకంతో ఈ ప్రాంత సభ్యులు ఆత్మకూరు డివిజన్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అలాగే జిల్లాలోని మిగిలిన కార్యవర్గా అసోసియేషన్ ఎన్నికలు కూడా పూర్తయిన తర్వాత జిల్లా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. తమ కార్యవర్గంపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై తాము నిరంతరం పోరాడి సాధిస్తామని వారు తెలిపారు. ఎన్నికల్లో డివిజన్ స్థాయిలో మొత్తం 7 ఓటర్లు ఉండగా 15 మంది కార్యవర్గ సభ్యులుగా పోటీ చేసి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన వారు ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు బొప్పరాజు ప్యానెల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మైనింగ్‌కు వ్యతిరేకంగా ఆందోళన

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని భాస్కరాపురం, జంగంరెడ్డిపల్లి గ్రామంలో ప్రతిపాదిత క్వార్ట్జ్ మైనింగ్ సమస్య గ్రామస్తుల్లో ఆందోళన రేపుతోంది. గత కొన్ని రోజులుగా ఈ సమస్యపై గ్రామస్తులు కంటిమీద కునుకు లేకుండా రాత్రింబవళ్ళు చర్చలు, భయాందోళనలతో గడుపుతున్నారు. మైనింగ్ ప్రారంభమైతే పర్యావరణం, భూగర్భ జలాలు, వ్యవసాయ భూములు దెబ్బతింటాయని వారు భావిస్తున్నారు. గ్రామస్తులు ఇప్పటికే పలుసార్లు సంబంధిత అధికారులకు, రాజకీయ నాయకులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు సమర్పించారు. అయినప్పటికీ, సమస్య పరిష్కారానికి ఎటువంటి హామీ రాకపోవడంతో, ఆదివారం ఉదయం అందరూ ఒకచోట చేరి నాగర్పమ్మ అమ్మవారిని దర్శించుకుని "మైనింగ్ నుండి తమను, గ్రామాన్ని కాపాడండి" అని ప్రార్థించారు. ఈ సందర్భంగా మహిళలు, వృద్ధులు, యువకులు ఏకకంఠంతో నినాదాలు చేస్తూ మైనింగ్‌కు వ్యతిరేకంగా తమ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామం, పంట పొలాలు, తాగునీటి వనరులు కాపాడటం కోసం చివరి వరకు పోరాటం చేస్తామని గ్రామస్తులు స్పష్టంగా చెబుతున్నారు.


అమ్మవారిని ప్రార్థిస్తున్న గ్రామస్తులు

విఆర్‌ఎలకు కనీసవేతనం చెల్లించాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

గ్రామ రెవెన్యూ సహాయకులుగా ఉంటూ సేవలందించే విఆర్‌ఎలకు కనీస వేతనం ఇవ్వాలంటూ విఆర్‌ఎల జిల్లా సంఘం అధ్యక్షులు విలచ్చయ్య కోరారు. బుచ్చిరెడ్డిపాలెం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం స్థానిక మండల విఆర్‌ఎలతో కలిసి ఆయన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఆర్‌ఎల అదనపు పని కష్టాన్ని ప్రభుత్వం గుర్తించి కనీస వేతనం రూ.26వేలకు పెంచాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విఆర్‌ఎలకు పేస్కేల్ అమలు చేసినట్లు ఎపిలో కూడా అమలుచేసి నామినీగా విధులు నిర్వహిస్తున్న విఆర్‌ఎలను గుర్తించాలన్నారు. అటెండర్, నైట్ వాచ్‌మెన్, రికార్డ్ అసిస్టెంట్ లాంటి కాళీ పోస్టులను అర్హులైన విఆర్‌ఎలకు భర్తీ చేయాలన్నారు. 18, 19, 21 తేదీలలో విజయవాడలో జరగబోయే సమావేశాలలో విఆర్‌ఎల డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేస్తామని లచ్చయ్య పేర్కొన్నారు. అనంతరం విఆర్‌ఎలు నూతన కమిటీగా ఎన్నికైంది. మండల అధ్యక్షులు జే చెన్నయ్య, ఉపాధ్యక్షులు ఎస్.కె అమీర్, కోశాధికారి డి రాధమ్మలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, విఆర్‌ఎలు పాల్గొన్నారు.


ఎన్నికైన నూతన కమిటీ

ఇద్దరు మత్స్యకార యువకులు మృతి

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలం తుమ్మలపెంట సముద్రంలో చేపలు పట్టేందుకు వల వేస్తూ, ప్రమాదవశాత్తు ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. తుమ్మలపెంట పంచాయతీ పల్లెపాలెంకు చెందిన ఐల శివకృష్ణ (22)ఉయ్యాల విష్ణు (19) ఆదివారం చేపలు పడుతూ, వల వేస్తున్నారు. అలల తాకిడికి తట్టుకోలేక గల్లంతయ్యారు. 2 గంటల తర్వాత వారి శవాలు సముద్రపు ఒడ్డుకు కొట్టుకుని వచ్చాయి. ఈ ఘటనతో పల్లెపాలెం గ్రామంలో విషాదం అలుముకుంది. ఇద్దరి యువకుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. దానిపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకులు మృతి చెందడం బాధాకరం : ఎంఎల్ఎ వెంకట క్రిష్ణారెడ్డి

తుమ్మలపెంట తీరంలో సముద్రపు వేటలో ఇద్దరు యువకులు మతి చెందడం బాధాకరమని కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంట సముద్రంలో వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు ఇద్దరు యువకులు మృతి చెందిన విషయం తెలుసుకున్న కావలి ఎంఎల్ఎ వెంటనే స్థానిక ఏరియా వైద్యశాలకు వెళ్లి, యువకుల మృతదేహాలను సందర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఇదొక దురదృష్టకర సంఘటన అని అన్నారు. సముద్ర వేటకు వెళ్లిన ముగ్గురులో ఇద్దరు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. బోటు లేకుండా వేటకు పోవడంతోనే ప్రమాదం జరిగి మృతి చెందారన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని తెలిపారు.





క్రీడల్లో యువత రాణించాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

క్రీడలను యువత అలవర్చుకోవాలని టిడిపి మండల కార్యదర్శి ఈదురు వినోద్ అన్నారు. ఆదివారం మండలంలోని నరసాపురం ఎం.వి.ఆర్.ఆర్. పాఠశాలలో మార్నింగ్ స్టార్స్ ఆధ్వర్యంలో 8వ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ బహుమతి ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ టిడిపి నాయకులు ఈదూరు చెన్నయ్య, టిడిపి నాయకులు తుమ్మలపెంట హరి విచ్చేసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ముఖ్య అతిథులను సన్మానించారు. అనంతరం టిడిపి మండల కార్యదర్శి ఈదురు వినోద్ మాట్లాడుతూ యువత చెడుమార్గం వైపు వెళ్లకుండా క్రీడలలో రాణించాలన్నారు. యువతను ప్రోత్సహిస్తూ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆర్గనైజర్ నరేష్ సురేష్‌ను ఆయన అభినందించారు. ప్రతి గ్రామంలోనీ యువత ఏదోక క్రీడలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు గురై మహిళ మృతి

ప్రజాశక్తి-సంగం

తమ్ముడికి రాఖీ కట్టేందుకు వచ్చి పాము కాటుకు గురై రావమ్మ అనే మహిళ మృతి చెందిన సంఘటన సంగం మండలం అన్నారెడ్డిపాలెం పల్లిపాలెంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు.. అన్నారెడ్డిపాలెం పల్లిపాలెంకు చెందిన పాకం రావమ్మ అనే మహిళ పనులు చేసుకుంటూ బుచ్చిరెడ్డిపాలెంలో నివాసం ఉంటున్నారు. తన తమ్ముడు హజరతయ్యకు రాఖీ పౌర్ణమి నాడు రాఖీ కట్టేందుకు అన్నారెడ్డిపాలెంకు వచ్చి తమ్ముడికి రాఖీ కట్టి తన ఇంటికి వెళ్ళింది. ఇంట్లో పనులు చేసుకుంటుండగా పాముకాటు వేసింది. తీవ్ర అస్వస్థకు గురైన రావమ్మను గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యంలో మృతి చెందింది. రావమ్మ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.


మాట్లాడుతున్న డిఎస్‌పి శ్రీధర్

ఇద్దరు నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలం తుమ్మలపెంటలో జలజీవన్ మిషన్ పథకం కింద వైసిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన శిలాఫలకం (పైలాన్)ను కూల్చివేసిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిస్తున్నట్లు కావలి డి.ఎస్.పి. శ్రీధర్ తెలిపారు. ఆదివారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఆయన వివరాలను తెలియజేశారు. పామాంజి యానాదయ్య, కోడూరు జక్కరయ్య, ప్రేమసాగర్, వాయిళ్ల తిరుపతి, కొమరి రాజు, కొమరి శీనులపై కేసు నమోదు చేశామన్నారు. యానాదయ్య, జకరయ్యలను అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపిస్తున్నామన్నారు. మిగిలిన ఐదుగురు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. సమావేశంలో రూరల్ సి.ఐ.లు, ఎస్.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సును ఢీకొన్న బైక్
- యువకుడికి గాయాలు

ప్రజాశక్తి-దగదర్తి

మండలంలోని ఉలవపాళ్ల జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై ముందు వెళ్తున్న ఆర్‌టిసి బస్సును వెనుక వైపు నుండి బైక్ ఢీకొనడంతో యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు.. కావలి నుండి నెల్లూరు వైపు వెళ్తున్న పల్లె వెలుగు బస్సు ఉలవపాళ్ళ సర్వీసు రోడ్డు బస్ స్టాప్‌లో ప్రయాణికులు దిగారు. బస్సులో ఉండిపోయిన మరొక ప్రయాణికురాలు మళ్లీ ఆపమని అడగడంతో డ్రైవర్ బస్సును నిలిపివేశారు. అదే సమయంలో వెనుక నుంచి అదే గ్రామానికి చెందిన ప్రవీణ్ బైక్‌పై వెళుతూ ఆగుతున్న బస్సును వెనుక నుంచి ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ప్రవీణ్ కుడి కాలుకు తీవ్ర గాయమైంది. వెంటనే బంధువులు గాయపడిన ప్రవీణ్‌ను కావలి హాస్పిటల్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జంపానికుమార్ తెలిపారు.

పశువులకు వైద్యం కరువు..

ప్రజాశక్తి- సీతారాంపురం

వ్యవసాయం ఒక వైపు చితికి పోతున్న సందర్భంలో పాడిపై రైతులు మక్కువ చూపుతున్న తరుణంలో పశు వైద్యులు రైతులకు అందని ద్రాక్షగానే మిగులుతుంది. దట్టమైన అడవి ప్రాంతానికి ఆనుకుని ఉన్న సీతారాంపురం మండలంలో పాడిపశువులు అధికంగా ఉన్నాయి. ఇక్కడ ఒక పాలు కేంద్రం ఉండడంతో ప్రతి పల్లెలోనే ఆవులు బర్రెలు రైతులకు బతుకుదురుగా మారిపోయాయి. గ్రామీణ ప్రాంతాలలో మేకలు గొర్రెలు లాంటి మూగజీవాలు ఎంతో మందికి జీవనాధారంగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితులలో పశు వైద్యం అందుబాటులో ఉండాల్సిన తరుణంలో సీతారాంపురం మండలం పశువుల ఆసుపత్రి వైద్యం వైద్యంలో డాక్టర్ సరిగా లేకపోవడం తాను సీతారాంపురం మండలానికి ఇన్‌ఛార్జి మాత్రమే గానీ రెగ్యులర్ డాక్టర్ కాదని చెప్పడం పశువుల ఆసుపత్రిని వారికి అనుకూలంగా తారాస్థాయిలో ప్రభావైతం చేసుకుంటున్నా.. అది కేవలం ప్రచారం వరకే పరిమితం అయిందని విమర్శలు వెలివిస్తున్నాయి. మండలంలోని పలు గ్రామాలలో పశు వైద్యసేవలపై తీవ్రస్థాయి విమర్శలు నిలబడుతున్నాయి. పశు వైద్య కేంద్రాలు లేకపోవడంతో ఉన్నవాటిలో సిబ్బందికి ఘర్వరేజ్ కావడంతో పలు గ్రామాల ప్రాంతాల రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గొర్రెలు, మేకలు, గేదెలకు, నాటు కోళ్లు చిన్నపాటి అనారోగ్యం వచ్చిన మందుల కోసం దూరంగా ఉన్న పట్టణాలు తీసుకెళ్ళవలసి వస్తుంది. కిలోమీటర్ దూరం ప్రయాణించి వేల రూపాయలు ఖర్చుపెట్టిన వైద్యం అందడం లేదని గ్రామీణ రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువైద్య డాక్టర్లు నియమాలు లేకపోవడంతో ఔషధాలు కొరత మౌలిక సదుపాయాలు వల్ల పశువులు మరణిస్తూ పశువులు కూడా చోటు చేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇటీవల నాటు కోళ్లకు వ్యాధి తెగుళ్ల అధిక అధికమై రైతులు జీవనాధారంగా ఉన్న పశు సంపదను రక్షించేందుకు ప్రభుత్వ తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



పశు వైద్యశాల



'కండే' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం కచ్చేరిమిట్టలో ఉన్నమీకోసం స్వచ్ఛందసేవా సంస్థ నిర్వహిస్తున్న బ్లెస్డ్ హోమ్‌లోని విద్యార్థుల మధ్య అంతర్జాతీయ పారిశ్రామికవేత్త "కండే వెంకటేశ్వర్లు" పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మీకోసం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడుతూ ఖండంతరాలు దాటినా, జన్మభూమి మీద అలాగే పేద ప్రజలపై ఉన్న ప్రేమతో అనేక సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేపడుతూ, తనకున్న సామాజిక స్పృహను చాలా గొప్పదిగా అభివర్ణించారు. కండే చిన్న నాటి స్నేహితుడు డిప్యూటీ తహశీల్దార్ మల్లి నరేష్ మాట్లాడుతూ ప్రాణ మిత్రుడైన కండే వెంకటేశ్వర్లు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ చిన్న నాటి నుండి కష్టపడి చదివి మంచి ఉన్నత స్థాయిలో ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందని, బ్లెస్డ్ హెూమ్ పిల్లలు అందరూ కండే లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని అతనిలా కష్టపడి చదువుకొని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి రావాలని కోరారు. కార్యక్రమంలో ఏగురి దాసు, గాలి ప్రసాదు, కత్తి పుల్లయ్య, డానియల్ బాబ్జి, కత్తి సందీప్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.